




# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక


పబ్లిష్ : తెలంగాణ గురువారం 22 -05-2025 సంపుటి : 01 సంచిక :164 ఎడిటర్ : పెనుగొండ సతీష్ పేజీలు : 08 వెల : 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

## మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు

- పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం
- రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్


**హైదరాబాద్, మే21 (ఆకాంక్ష):** మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర

మిగతాది 2 లో...

# దేశంలో మళ్లీ కరోనా బెల్స్

## ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు

## జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం



**న్యూఢిల్లీ,మే21(ఆకాంక్ష):** దక్షిణాసియాలో కొవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్ట్‌లు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది. దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. జలుబు, దగ్గుతో బాధపడుతున్న రోగులతోపాటు ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దవాఖానలను ఆదేశించింది. సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. ఏప్రిల్ చివరి వారంలో 11వేల కేసులు సింగపూర్‌లో నమోదుకాగా, మే మొదటి వారానికి ఆ సంఖ్య 14,000 దాటింది. హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.

# రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

- ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే
- తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్



**న్యూఢిల్లీ, మే21 (ఆకాంక్ష):** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు.

మిగతాది 2 లో...

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

## కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర

- ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
- కెసిఆర్‌కు నోటీసులపై కెటిఆర్ విమర్శలు



**నల్లగొండ, మే21 (ఆకాంక్ష):** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని, బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమిషన్ల

మిగతాది 2 లో...

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

## లోతట్టు ప్రాంతాలు జలమయం..ట్రాఫిక్‌కు అంతరాయం

- ఉరుములు,మెరుపులతో దంచికొట్టిన వాన
- తెలంగాణ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం



**హైదరాబాద్, మే21 (ఆకాంక్ష):** హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు

మిగతాది 2 లో...

# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

## అగ్రనేత,పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- గణపతి తరవాత బాధ్యతలో నంబాల
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి



**బీజాపూర్, మే21 (ఆర్ఎన్ఎ):** ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ

మిగతాది 2 లో...

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

## దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత

- ట్రావెల్ జో పేరుతో పర్యటనలు
- పాక్ హైకమిషన్ కార్యాలయంలో డానిష్‌తో సంబంధాలు
- జ్యోతి మల్హోత్రా విచారణలో విస్తుపోయే నిజలు



**న్యూఢిల్లీ, మే21 (ఆకాంక్ష):** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో

మిగతాది 2 లో...

# రాగల మూడ్రోజులు వర్షాలు

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం సూచన

**హైదరాబాద్,మే21(ఆకాంక్ష):** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు

మిగతాది 2 లో...



# నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

- సిఎం రేవంత్పై అనుచిత వ్యాఖ్యలు సహించం
- కెటిఆర్‌ను హెచ్చరించిన విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, మే21 (ఆకాంక్ష):** కేటీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చెక్కినట్లుగా ప్రవర్తిస్తున్నాడని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు కెటిఆర్ జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన



ఆకాంక్ష
T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక
గురువారం 22 - 05 - 2025
ఆకాంక్ష ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

## రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఃరాజీవ్ గాంధీ వర్థంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఃరాజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

## కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమీషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.


## రాగల మూడ్రోజులు వర్షాలు

అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ఇక వాతావరణశాఖ ప్రకారం మరో రెండు రోజులు వర్షాలు పడతాయన్న కారణం చేత సీఎం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

## నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి గురించి అనవసరంగా మాట్లాడటం తగదన్నారు. అంతే కాకుండా కేటీఆర్ తన నోరును అదుపులో పెట్టుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేసారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఉమ్మడి జిల్లా మంత్రులు అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టుల పరంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ముందుండి వాటిని నడిపిస్తున్నారు. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి జిల్లాలో రోడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఇక కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలి కులేశ్వరంగా మారిందని ఎద్దేవా చేసారు. ఈసారి కాళేశ్వరం లేకపోయినా రికార్డు స్థాయిలో పంట పండింది. ఇది మీ కళ్ళకి కనిపించడం లేదా? నల్గొండ జిల్లా మా హయాంలో అన్నం పెట్టే జిల్లాగా మారింది. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని అన్నారు. స్కాంల చరిత్ర ఆ పార్టీదే అని బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసారు. ఇక వేయి ఎలుకలు తినిన పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్టుగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నాడని.. కేటీఆర్ మా సీఎంపై నోరు జారితే, నోటిని యాసిడ్‌తో కడుగుతాం.. జాగ్రత్తగా ఉండాలని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చిల్లర విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ



అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంగ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. ...వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో



జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా ఏర్పాట్లు చేశాడని విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచయమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్థాన్ నిఘా అధికారులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబైల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానించలేదని తెలిపింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పుకుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యక్తులతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే ఐడిలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది.

# హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడింది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడింది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగిపోర్లుతుండటంతో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.


# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్



విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1. 5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్,



రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్దాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.





# టిడిపి శ్రేణులకు మహానాడు పండుగ వంటిది

## సందడి వాతావరణంలో ఘనంగా జరిగిన గుడివాడ టిడిపి మినీ మహానాడు

- ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు
- నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా పాల్గొన్న టిడిపి శ్రేణులు...
- పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే రాము ప్రసంగం
- కష్టించే కార్యకర్తలకు టిడిపి అండ: ఎమ్మెల్యే రాము
- వైకాపా అరాచక వాదులకు శంకరగిరి మాన్యాలే గతి...



**గుడివాడ, ఆకాంక్ష :** ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు మహానాడు... పండగ వంటిదని ఆర్టీసీ చైర్మన్, టిడిపి అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు.గుడివాడ పట్టణంలోని %ఎఖ= ఒ ఎచీదీ% ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గస్థాయి టీడీపీ మినీ మహానాడు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది.మహానాడులో నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు,పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము మరియు పార్టీ నాయకులు పూలమాలలతో నివాళు లర్పించి జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహానాడు సభలో కొనకల్ల నారాయణరావు మాట్లాడుతూ. మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నిజమైన పండుగ అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు మూల స్తంభాలని, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు.జగన్ హయాంలో రాష్ట్రంలోని అన్ని రంగాలు విచ్చిన్నమై రాష్ట్రం అప్పుల ఊబిల్లోకి వెళ్లిందని పేర్కొన్నారు. సీఎం చంద్ర బాబు రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నడిపించేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో కార్యకర్తలు ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ కోరారు. సూపర్-6 పథకాలను ఇప్పటికే మూడు అమలు చేయగా ఆగుస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ఆచరణలోకి రానుంద న్నారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. తెదేపా పటిష్ఠతకు కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అన్న ఎన్టీఆర్ ను జ్ఞప్తికి తెచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు బహిరంగ సభకు గుడివాడ నియోజకవర్గం నుంచి వేలాదిగా పాల్గొంటామన్నారు.సభా వేదికపై మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ లపై ఎమ్మెల్యే రాము విమర్శల వర్షం గుప్పించారు. ఎన్నికల అనంతరం నేను అమెరికా వెళ్ళిపోతానని పిచ్చి వాగుడులు వాగిన వ్యక్తి..నేడు ఎక్కడకు పారిపోయి దాక్కున్నాడని ప్రశ్నించారు. విర్రవీగుతు విధ్వంసం సృష్టించిన ప్రతి ఒక్కరికి చట్ట ప్రకారం గుణపాఠం తప్పదన్నారు.దేవుడు లాంటి చంద్రబాబు, యువ నేత లోకేష్ లపై సైకో మాదిరి మాట్లాడుతూ పేట్రేగి పోయిన వంశీ కి పట్టిన గతే గుడివాడ మాజీ ఎమ్మెల్యేకు కూడా పడుతుందని ఎమ్మెల్యే రాము జోష్యం చెప్పారు.గుడివాడ అభివృద్ధి, ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని సభ వేదికలో ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.స్వర్గీయ అన్న ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పేదలకు కూడు, గూడు, నీడ అందించి ఒక చరిత్ర సృష్టించిన మహా నాయకుడు అన్నారు. ఎన్టీఆర్ మహిళలను, బడుగు, బలహీనవర్గాలను అన్నివిధాలా ముందుకు నడిపించారని, అదే బాటలో సీఎం చంద్రబాబునాయుడు నడుస్తూ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన జరుగుతుందని, ఇది నిజమైన ప్రజా ప్రభుత్వమని, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సర్గీయ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఏటా తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించే గొప్ప పండగైన 'మహానాడు'ను విజయవంతం చేయాలని సభా వేదికపై సీనియర్ టిడిపి నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవుతున్నామని నాయకులు పేర్కొన్నారు. సభా వేదికపై ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను పార్టీ నాయకత్వం ఆమోదించింది.మహానాడులో చిన్నారులు నిర్వహించిన కూచిపూడి, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు సభికులను ఆకట్టకున్నాంు. మహానాడం కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు నూకాలమ్మ యాదవ్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, సాయన పుష్పవతి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ రవి, వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్,పార్టీ నాయకులు అబ్దుల్ సత్తార్,జానీ షరీఫ్,అంగడాల శ్రీను,గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి నేతలు, ప్రజా ప్రతినిధులు, తెలుగు మహిళలు, తెలుగు యువత, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సెల్ నాయకులు, మండల, వార్డు కమిటీల పెద్దలు, టిడిపి అనుబంధ విభాగాలు నాయకులు వేలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో మీకున్న సంబంధం ఏమిటి?

## 2014లో మంథని నియోజకవర్గంలో జరిగిన నాలుగు దళిత హత్యల కేసుల్లో మీరు ఆరోపణలు ఎదుర్కొన్నారా?

- 2023 ఎన్నికల్లో మంథనిలో ఖభాలీలను, కట్టప్పలను మీరు తయారు చేశారా?
- దళితుల పట్ల మీ కపట ప్రేమను ప్రజలు గుర్తించారా?
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంథని (ఆకాంక్ష న్యూస్):** మంథని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం ఉత్కంఠను రేకెత్తించింది. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వోడ్నాల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, కొండ శంకర్, ఆకుల కిరణ్‌లు పాల్గొన్న ఈ సమావేశంలో పుట్ట మధూకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్,వోడ్నాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ... పుట్ట మధూకర్ తన నోరు అదుపులో పెట్టుకోవాలని తల్లి లాంటి ఐఏఎస్ అధికారి శైలజ రామయ్యర్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరం" అని హెచ్చరించారు."ఐఏఎస్ శైలజ రామయ్యర్‌పై అవాస్తవ ఆరోపణలు చేస్తే సహించేది లేదు. ఖబర్దార్ అంటూ ముందుగా చెబుతున్నాం" అని స్పష్టం చేశారు.ఇలాంటి వ్యవహారాలు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలకు దారితీయొచ్చు" అని అన్నారు.

### రాజ్యాంగంపై అవగాహన - దుద్దిళ్ల కుటుంబానికి ప్రశంసలు:

"ప్రజలు రాజ్యాంగం పట్ల అవగాహనతో, న్యాయాన్ని ఆశ్రయిస్తూ గౌరవంగా జీవిస్తున్నారు. ఇది దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో సాధ్యమైందని స్పష్టం చేశారు. మంథనిలో బహుజనులు భద్రతతో, ఆత్మగౌరవంతో బ్రతుకుతు న్నారని అది దుద్దిళ్ల కుటుంబానిదే ఘనత" అని నేతలు అభిప్రాయపడ్డారు.

### వంశీకృష్ణ విజయంలో మంథని కీలక పాత్ర:

"గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలుపునకు మంథని నియోజకవర్గం నుంచే అత్యధిక మెజారిటీ లభించింది. ఇది శ్రీధర్ బాబు, శ్రీనుబాబు కృషికి ఫలితం" అని తెలిపారు.




### బీఆర్ఎస్ నేతలపై విమర్శలు:

"బీఆర్ఎస్ నేతలు గజ్జికి లేని దురదతో వంశీ విషయంలో అనవసర దూకుడు చూపుతున్నారు. ప్రోటోకాల్ వివాదం యాడ్ ఏజెన్సీ పొరపాటు వల్ల జరిగిందని స్పష్టంగా తెలిసిన విషయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం చిచ్చురిపెట్టే ప్రయత్నం చేయడం తగదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పార్టీ అంతర్గత విషయాల్లో మధూకర్ జోక్యం వద్దు:

"మీరు మా పార్టీ అంతర్గత విషయాల్లో జోక్యం చేయవద్దు. దళితుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు వదిలేయండి. మీ స్వార్థ రాజకీయాలకు మా పార్టీ వేదిక కాదని మరోసారి హెచ్చరిస్తున్నాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, వోడ్ల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, పూదరి శంకర్, వేరవేన లింగయ్య, రామ్ రాజశేఖర్, ఆకుల కిరణ్, మంతిని సత్యం, గౌట్కరీ కిషన్, భీముని స్వామి, కర్ణ కృష్ణ, భీముని వెంకటస్వామి, వెట్లూరి రామస్వామి, ఎరుకల మధు, అక్కపాక సది, గొల్లపల్లి శ్రీనివాస్, ఉప్పట్ల బాపు, నాగుల రాజయ్య, శ్రీపతి బానయ్య, వి.కె. రవి, కుర్ర లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్‌లో గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్...

**మంచిర్యాల (ఆకాంక్ష న్యూస్) :** రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీసులు గంజాయి కేసులో ముగ్గురు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో రెండవ ఎస్ఐ లలిత పర్యవేక్షణలో పెట్రోలింగ్ సందర్భంగా ఈద్గా ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఒక్కొక్కరివద్ద 50 గ్రాములు చొప్పున మొత్తం 150 గ్రాముల గంజాయి లభ్యమైంది.విచారణలో వారు మంచిర్యాల రాజీవ్‌నగర్‌కు చెందిన వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి రామకృష్ణాపూర్‌లో విక్రయించేందుకు వచ్చామని అంగీకరించారు. నిందితులు గోలివాడ సాయితేజ, గొల్ల శివ, తాళ్ళపల్లి అఖిల్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి దుష్ప్రభావాల నుంచి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ




అరెస్టులో పాల్గొన్న ఎస్ఐ లలిత, హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, నవీన్‌లను ప్రశంసించారు.

# పాత స్టాక్‌కి కొత్త రేట్లు: వైన్‌షాప్‌లలో అవినీతి కాజీ!

**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మద్యం ప్రియులు అయోమయంలో పడ్డారు. పాత స్టాక్‌కే కొత్త రేట్ల వసూలు చేస్తూ ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నారు. ప్రభుత్వం తాజా మద్యం ధరలు పెంచిన తర్వాత కొత్త స్టాక్ వచ్చినప్పుడు మాత్రమే ఆ రేట్లు వర్తించాల్సి ఉంటుంది. కానీ, రామగుండంలో కొన్ని వైన్ షాపులు ఇప్పటికే పెరిగిన ధరలను పాత స్టాక్‌పైనా అమలు చేస్తున్నాయి.ఇది సాధారణ ధరల పెంపు కాదని, ఎక్సైజ్ శాఖ అధికారులతో వైన్ షాప్ యజమానుల కుమ్మక్కే కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు వినియోగదారులు దీనిని ప్రశ్నిస్తే, "తీసుకోవాలంటే తీసుకోండి, లేకపోతే వెళ్లిపోండి " అంటూ సిబ్బంది క్షిప్తంగా స్పందిస్తున్నారని సమాచారం. ఈ చర్యలతో వినియోగదారులు నష్టపోతున్నా, షాపు యజమానులు భారీ లాభాలు పొందుతున్నారు. పాత స్టాక్‌ను తక్కువ ధరకే కొనుగోలు చేసినవారు, కొత్త ధరలతో అమ్మకాలు జరిపి మధ్యలో పెద్ద మొత్తంలో లాభం గడించుకుంటున్నారు. ఈ లాభాల్లో వాటా కోసమే ఎక్సైజ్ అధికారులు నిశబ్దంగా ఉండి, పరిపాలనలో వ్యవస్థాపిత అవినీతికి ఊతమిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని, ప్రజలను మోసం చేసే షాపులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.విజ్ఞుల అభిప్రాయం ప్రకారం, ఇది కేవలం మద్యం ధరల పెంపు కాదు %-% ఇది వ్యవస్థపై నమ్మకాన్ని పోగొట్టే అవినీతికి ఉదాహరణ అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# మహిళలకు గ్రామపంచాయతీలలో రిజర్వేషన్ ఇప్పించిన ఘనత రాజీవ్ గాంధీదే.

## పీసీసీ అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు ఆధ్వర్యంలో పంజాగుట్ట చౌరస్తాలో, మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పి సి సి అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు మహిళలకు గ్రామపంచాయతీలలో రిజర్వేషన్ ఇప్పించిన ఘనత శ్రీ రాజీవ్ గాంధీ దే అని అన్నారు.దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ అని అన్నారు. తదితరులు పాల్గొన్నారు

# జాతీయ విద్యావిధానం..మోదీ ప్రభుత్వంపై కోర్టుకెక్కిన తమిళనాడు ప్రభుత్వం



**చెన్నయ్ (ఆకాంక్ష న్యూస్) :** జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య గత కొంతకాలంగా ఓ యుద్ధమే జరుగుతోంది. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది.అయితే, జాతీయ విద్యావిధానం ముసుగులో కేంద్రం తమపై హిందీ భాషను బలవంతంగా రుద్దుతోందని తమిళనాడు ప్రభుత్వం మండిపడుతోంది. ఈ అంశంలో స్టాలిన్ ప్రభుత్వం తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానం అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని కోర్టుకు తెలిపింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది.పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గతేడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం తన పిటిషన్‌లో ప్రస్తావించింది. ఆ తర్వాత ఈ పథకం కింద ఖర్చు కోసం రూ.3,585.99 కోట్ల నిధుల కేటాయింపు జరిగిందని పేర్కొంది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు అని తెలిపింది. ఈ నిధులు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది. అయితే, జాతీయ విద్యా విధానం అమలు చేయడం లేదన్న కారణంతో ఆ నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందని పిటిషన్‌లో వివరించింది.

# పచ్చని అడవిలో రక్తపుటేరులు పారిస్తున్న బీజేపీ ప్రభుత్వం నక్సల్స్ తో చర్చలు జరపాలి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** గత కొన్నిరోజులుగా మధ్యబరత అడవిలో బీజేపీ ప్రభుత్వం "ఆపరేషన్ కగార్"పేరుతో హత్య కండను కొనసాగిస్తుంది ఈరోజు చెత్తిస్ గాడ్ అడవిలో 30 మంది నక్సల్స్ ను కాల్చి చంపడం బీజేపీ ,ఆర్ఎస్ఎస్ , బ్రాహ్మణీయ మనువదుల కుట్రలను బహిర్గతం చేస్తున్నారని పేదల హక్కుల కోసం తమ జీవితాలనే త్యాగం చేస్తూ పేదల పక్షాన పోరాడుతున్న విప్లవ కారులను పొట్టన పెట్టుకొంటున్న ఈ దళారి ప్రభుత్వం కూల్చేందుకు దేశంలోని వామపక్ష,ప్రజాతంత్ర,అంబేద్కర్ వదులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారుఅడవిలో ఉన్న అపారమైన ఖనిజ, నిది,బాక్సైట్,ముడిసరుకు, అదానీ,అంబానీ,బిర్లా,విదేశీ కార్పొరేట్ కోపినీల కోసమే ఈ హత్యలు ,రాజ్యహింసలో భాగమే అని, బీజేపీ, ఆర్ఎస్ఎస్, బ్రాహ్మణీయ మనువదుల రాజ్యానికి వెతిరేకంగా ఉద్యమ లు నిర్మించాలని మల్లేపల్లి ప్రభాకర్ ఒక ప్రకటనలో కోరారు

# దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు.. రేవంత్ రెడ్డి ఆలోచనలు..




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్ఏ 'స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ %-% మే 2025' నివేదిక వెల్లడించిందని తెలిపారు. తలసరి ఆదాయం ?1.25 లక్షల నుంచి ?3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు.ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యమని అన్నారు.. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని "దివాలా" రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారని మండిపడ్డారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

# తెలంగాణలో ప్రజాప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ ఎంపి మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్, టిడిపి పార్టీలు కలిసి పోటీచేయబోతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని.. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు కమిషన్ ఇచ్చిన నోటీసులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఏమైనా చట్టానికి అతీతులా?.. తప్పు చేసినట్లు తేలితే శిక్ష అనుభవించక తప్పదని మల్లు రవి అన్నారు. కాగా, బిఆర్ఎస్, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే అవసరం తమకు లేదని కెసిఆర్ చెప్పారు.

# అతి వేగంతో డిసిఎంను ఢీకొట్టిన కారు ముగ్గురు యువకులు మృతి



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : అతి వేగంతో కారు డిసిఎంను ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం ఉదయం హయత్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం%ౌ%. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్‌కు చెందిన పిన్నింటి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు చంద్రసేనారెడ్డి (24) డిగ్రీ పూర్తి చేశాడు. చుంచు జంగారెడ్డి కుమారుడు చుంచు వర్శిత్‌రెడ్డి (23) విద్యార్థి, చుంచు శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు చుంచు త్రినాథ్‌రెడ్డి (24), ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు పవన్ కళ్యాణ్‌రెడ్డి (24) నలుగురు కలిసి స్కోడా కారు ఎంహెచ్ 02 డిజి 0771లో మంగళవారం రాత్రి పెద్ద అంబర్‌పేట్‌లోని ఓ రిసెప్షన్‌కు వెళ్లారు. తిరిగి అక్కడి నుండి ఉప్పల్ నారపల్లిలో ఉన్న వ్యవసాయ క్షేత్రం వద్ద రాత్రి గడిపారు.బుధవారం ఉదయం తెల్లవారు జామున నారపల్లి నుండి కుంట్లూర్‌కు ఇంటికి తిరుగు ప్రయాణంలో కుంట్లూర్ వద్ద అతి వేగంతో డిసిఎం టిఎస్ 07 యుకే 2664 కుంట్లూర్ నుండి పసుమాములకు వెళుతున్న డిసిఎంను కారు అతివేగంతో ఢీకొట్టడంతో కారులో ఉన్న చంద్రసేనా రెడ్డి, వర్శిత్‌రెడ్డి, త్రినాథ్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన పవన్‌కళ్యాణ్‌రెడ్డిని హయత్‌నగర్ సన్‌రైజ్ అసపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వారసులను కోల్పోయిన మూడు కుటుంబాలు గుండె పగిలేలా రోదించడంతో అందరిని కంటతడి పెట్టించాయి. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ హాజరై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించారు.

# ధర్మారం మండలంలో రాజకీయ ఉద్రిక్తత



ధర్మారం(ఆకాంక్ష న్యూస్) : ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేయడం వల్ల ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ నేతృత్వంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లే ప్రయత్నం చేసినప్పుడు, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ తీవ్రంగా స్పందించింది.

# నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం




నల్లగొండ(ఆకాంక్ష న్యూస్) : నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉంది. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి నాటకంలో భాగంగానే నోటీసులు.. ప్రజా సమస్యలను గాలికొదిలి నోటీసులు ఇస్తున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ ధ్వజమెత్తారు. నల్లగొండలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. %ూాదీజ% టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు లో సోనియా , రాహుల్ గాంధీ పై ఇడి సంచలన ఆరోపణలు



న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) : నేషనల్ హెరాల్డ్ కేసు లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) సంచలన ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల ద్వారా వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. ఈ మేరకు బుధవారం ఢిల్లీ ప్రత్యేక కోర్టులో ఈడీ తన వాదనలు వినిపించింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నవంబర్ 2023లో నేషనల్ హెరాల్డ్‌తో ముడిపడి ఉన్న రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసే వరకూ ఆ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోనియా, రాహుల్ అనుభవించారని కోర్టుకు తెలిపారు. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీని ఈడీ గతంలో విచారించింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపారన్న ఫిర్యాదు మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేపట్టాయి. అయితే, సీబీఐ విచారణ అర్ధాంతరంగానే నిలిచిపోగా.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతూ వస్తున్నది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబర్‌లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూాజీా%)కి చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించి.. నోటీసులు జారీ చేసింది. ఈడీ ఇప్పటి వరకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియాకు చెందిన దాదాపు రూ.751.9కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆయా ఆస్తుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. అక్రమ చలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పింది.నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను 1938లో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించారు. దీన్ని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అంటే ఏజేఎల్ ప్రచురించింది. 2008లో ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ వార్తాపత్రిక మూసివేశారు. అయితే, ఇక్కడే ఈ వివాదం ప్రారంభమైంది. దీని తర్వాత 2010లో, యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (%×ూ%) అనే కంపెనీ ఏర్పడింది. దీంట్లో దీనిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 38-38శాతం వాటాను కలిగిఉన్నారు. ఈ కేసులో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి 2012లో వైఐఎల్ రూ.2వేలకోట్లకుపైగా విలువైన ఏజేఎల్ ఆస్తులను కేవలం రూ.50లక్షలకు కొనుగోలు చేసిందని.. ఇది మోసమని ఆరోపించారు. ఇక ఈడీ చార్జిషీట్‌పై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరికొందరు నేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రధానమంత్రి, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలకు పాల్పడడం, బెదిరింపులకు ప్రత్నించడమే తప్ప మరొకటి కాదన్నారు. భారత జాతీయ కాంగ్రెస్.. దాని నాయకత్వం మౌనంగా ఉండదు.. సత్యమేవ జయతే! అంటూ ట్వీట్ చేశారు.

# థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం వాయిదా



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1వ తేదీ నుంచి థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయమై మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఉదయం నుంచి నిర్మాతలు, పంపిణీదారులతో జరిగిన వేర్వేరు సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. థియేటర్లను నడుపుతూనే ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే ఉదయం 11 గంటలకు తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి సుమారు 40 మంది డిస్ట్రిబ్యూటర్లు హాజరైనట్లు సమాచారం. అనంతరం, సాయంత్రం 4 గంటలకు తెలుగు నిర్మాతలతో ఛాంబర్ పెద్దలు చర్చలు జరిపారు. ఈ రెండు సమావేశాల్లోనూ థియేటర్ల మూసివేత ప్రతిపాదనపై వాడివేడిగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలలో అత్యధిక శాతం మంది సభ్యులు థియేటర్ల సమ్మెకు సుముఖత చూపలేదని, ప్రదర్శనలు కొనసాగిస్తూనే సమస్యలను పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలో క్యూబ్ సమస్యలపై కొన్ని రోజుల పాటు థియేటర్లు మూసివేయడం, అలాగే నటీనటుల పారితోషికాల విషయంలో కొన్ని రోజుల పాటు షూటింగులు నిలిపివేయడం వంటివి జరిగాయని, అయితే ఆ రెండు సందర్భాల్లోనూ ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాలేదని పలువురు సభ్యులు గుర్తుచేశారు. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి థియేటర్లు మూతపడకుండా, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని వారు సూచించారు. ప్రస్తుతం పైరసీ, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు, ఓటీటీ వేదికల ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం గణనీయంగా తగ్గిపోయిందని డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు మే 30 నుంచి పలు సినిమాలు వరుసగా విడుదల కానున్నాయని,ఇలాంటి కీలక సమయంలో థియేటర్లు మూసివేస్తే పరిశ్రమకు మరింత నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి, థియేటర్ల మూసివేత కార్యక్రమాన్ని పునరాలోచించుకుని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి సహకరించే విధంగా తోడ్పడాలని ఎగ్జిబిటర్లకు వారు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో జూన్ 1 నుంచి జరగాల్సిన థియేటర్ల బంద్ ప్రస్తుతానికి ఆగిపోయినట్లేనని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తదుపరి చర్చల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు పడనున్నాయి.

# ఏం ఆశించి మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయిస్తున్నారు

హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ఏం ఆశించి మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు గుప్పిస్తున్నారని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం పరోక్షంగా పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేల కోట్లు గడించి ఇప్పటికీ దళిత కార్డు ను ఉపయోగించుకుంటున్న కొందరు వ్యక్తులు ఉద్దేశపురకంగా మంత్రి శ్రీధర్ బాబు పై ఆరోపణలు విమర్శలు చేస్తున్నారని కాంతం మండిపడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన వారికి పార్టీ నుంచి టికెట్లు ఇవ్వడంలో వారి గెలుపుకు కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. సరస్వతీ పుష్కరాల సందర్భంగా జరిగిన దానికి మంత్రి శ్రీధర్ బాబుకు ఇలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో జరిగిన తప్పిదాన్ని మంత్రికి ఆపాదించడం సరికాదని సూచించారు. తెలంగాణ ప్రజా క్షేమాన్ని ఆశించే కాలేశ్వరం నిర్మించామని చెబుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణకు హాజరై తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణను అన్ని రకాలుగా నాశనం చేసింది కేసీఆర్ కుటుంబం అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు.



# పాక్ లో సింధు కాలువల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున నిరసన

**ఆగ్రహోదగ్రులైన ప్రజలు ఒక ఆయిల్ టాంకర్ కు, ఓమంత్రి ఇంటికి నిప్పు**

**నిరసన కారులపై పోలీసులు కాల్పులు ఇద్దరు మృతి**




న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) : పాకిస్తాన్ సైన్యం సింధు కాలువల ప్రాంతాన్ని యుద్ధ భూమిగా మార్చింది. పాకిస్తాన్ సైన్యం ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన సింధు కాలువల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఒక దశలో నిరసనలు దౌర్జన్య పూరితంగా మారాయి. ఆగ్రహోదగ్రులైన ప్రజలు ఒక ఆయిల్ టాంకర్ కు, ఓమంత్రి ఇంటికి నిప్పుపెట్టారు. నిరసన కారులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఫలితంగా ఇద్దరు చనిపోయారు. 15 మంది గాయపడ్డారు. ఉత్తర సింధ్ వర్చువల్ యుద్ధ భూమిగా మారిపోయింది. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకుడు బిలావల్ భుట్టో , ఆయన పార్టీని సింధీ ప్రజలు దుమ్మెత్తి పోశారు. తమ కష్టాలకు పంజాబ్ ఆధిపత్యమే కారణమని నిందించారు. చాలా కాలంగా సింధు నది వ్యవస్థపై విరసన వ్యక్తమవుతోంది. సైన్యం మద్దతుతో చేపట్టిన కాలువ ప్రాజెక్టును సింధు ప్రావిన్స్ లోని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆందోళన సాగిస్తున్నారు.ఆ ఆందోళన కొత్త ఊపు అందుకుంది. గత నెలలో ఈ ప్రాజెక్టును నిలిపివేసిన ప్రభుత్వం మళ్లీ మొదలు పెట్టడంతో నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో హింసాకాండ కా దారితీసింది. , పోలీసులు ఇద్దరిని కాల్చిచంపారు. నిరసన కారులు పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి చెందిన మంత్రి ఇంటిపై దాడి చేశారు.పాకిస్తాన్ లోని నాలుగు ప్రావిన్స్ లలో సింధ్, పంజాబ్ కీలకమైనవి. అధికార, సైనిక సంస్థల శక్తి కేంద్రాలు. పంజాబ్ ఆధిపత్యం పెచ్చు పెరుగుతోందని సింధ్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. సింధ్ కు చెందిన పీపీపీ షాబాజ్ షరీఫ్ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. సింధ్ ప్రావిన్స్ లోనూ అధికారంలో ఉంది.సింధీ జాతీయవాద పార్టీ జీ సింధ్ ముత్తహిదా మహాజ్ (జెఎస్ఎంఎం) సింధ్ కాలువ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తోంది.

## తెలంగాణలో రానున్న 4 రోజుల్లో వానలు కురిసే అవకాశం

**అధికారులను అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణలో రానున్న 4 రోజుల్లో వానలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ కేంద్రం(ఐఎండి) హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి అల్పపీడనంగా మారుతుందని.. మే 22న వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో వచ్చే నాలుగు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపిన ఐఎండి.. ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ కూడా పలు జిల్లాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, బేగంపేట్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకపూల్, నాంపల్లి, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, ఎల్బి నగర్ తోపాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.ఈక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ సూచనల మేరకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ రోడ్లపై నీళ్లు నిల్వకుండా చర్యలు చేపట్టాలని.. ట్రాఫిక్, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే, మార్కెట్లలో ధాన్యం తడవకుండా తగిన చర్యలు చేపట్టాలని.. కాంటాలు వేసిన ధాన్యాన్నివెంటనే మిల్లులకు తరలించాలని సిఎం రేవంత్ ఆదేశించారు.

## భారతదేశాన్ని ఆధునిక టెక్నాలజీ వైపు నడిపించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి**



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : భారతదేశాన్ని ఆధునిక టెక్నాలజీ వైపు నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని , ఆయన ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థ టెలికాం విప్లవం కంప్యూటర్ రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహం చాలా గొప్పవని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కొనియాడారు. భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా...గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ భాధితుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు ఎంఎల్సి మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, మాజీ ఎంపీ వి. హనుమంత రావు , మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ , రాష్ట్ర మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , రాష్ట్ర %ఐవీ=జు×ూ% వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి , మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖాలీద్ పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది...ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ గారు భారతదేశాన్ని ఆధునిక టెక్నాలజీ వైపు నడిపించిన గొప్ప నాయకుడని, ఆయన ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థ టెలికాం విప్లవం కంప్యూటర్ రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహం చాలా గొప్పవని, కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పలు జిల్లాల,నియోజకవర్గాల, మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## ఆపరేషన్ సిందూర్ తో చైనాతో మరింత బంధం

**పాక్, చైనా కారిడార్ విస్తరణకు పాక్ ఒప్పందం**

న్యూఢిల్లీ, మే21 (ఆకాంక్ష): భారతదేశంతో ఉద్రిక్తత మధ్య, పాకిస్థాన్ చైనాతో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిని పాకిస్థాన్ తన విజయాలలో ఒకటిగా భావిస్తోంది. వాణిజ్యం, వ్యవసాయం, పరిశ్రమలు సహా అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి పాకిస్థాన్ అంగీకరించింది. పాకిస్థాన్ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. మంగళవారం చైనాలో వాంగ్ యితో పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సమావేశం తర్వాత చైనాతో వాణిజ్య ఒప్పందం ప్రకటించారు. చైనాతో జరిగిన సమావేశంలో ఆర్థిక ఒప్పందాన్ని బలోపేతం చేయడమే కాకుండా, చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ఆఫ్ఘనిస్తాన్‌కు విస్తరించాలని కూడా నిర్ణయించినట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీనితో పాటు, రెండు దేశాలు స్థిరత్వం, శాంతిని కాపాడుకోవడంపై కూడా చర్చించాయని వెల్లడించింది. వాణిజ్యం, పెట్టుబడి, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, ఇతర రంగాలలో సహకారాన్ని పెంచుకోవడానికి చైనా, పాకిస్థాన్ అంగీకరించాయని పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ భేటీలో సిపెక్ విస్తరణపై నిర్ణయం తీసుకున్నట్లు పాక్ విదేశాంగశాఖ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ మంత్రి చేపట్టిన తొలి చైనా యాత్ర ఇదే. 'పాకిస్థాన్, చైనా, అఎ÷-గానిస్థాన్‌లు ప్రాంతీయ శాంతి, సుస్థిరత అభివృద్ధికి కట్టుబడి ఉంటాయి. దౌత్య సంబంధాలు కొనసాగించడం, కమ్యూనికేషన్లను బలోపేతం చేసుకోవడం, అభివృద్ధి వంటివే కీలకమైనవి. చైనా-పాక్ ఆర్థిక నడవాను అఎ÷-గానిస్థాన్ వరకు పొడిగించేందుకు అంగీకరించారు' అని దార్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాగా.. చైనా నుంచి పాక్ బలూచిస్థాన్ లోని గ్వదర్ వరకు సాగే సిపెక్ చాలా కీలకమైందని చెబుతున్నారు. చైనా నౌకలు పర్షియన్ సింధు శాఖ ద్వారా పయనిస్తూ ఎగుమతి, దిగుమతులు నిర్వహిస్తాయి. ఆ సింధు శాఖ మార్గాన్ని కాపాడుకోవడానికి సిపెక్‌లో భాగంగా గ్వదర్ రేవు నిర్మిస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే చైనా నౌకలు మలక్కా జలసంధిపై ఆధారపడటం తగ్గిపోతుందని చెబుతున్నారు. అయితే దీనిని భారత్ పూర్తిగా వ్యతిరేకించింది.

## ఫసల్ బీమా యోజన అమల్లో తీసుకువచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయండి



న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో సన్నకారు, చిన్న కారు, రైతులు పడుతున్న ఇక్కట్లను ఎదురవుతున్న , పలు సమస్యలను, కేంద్ర వ్యవసాయ శాఖ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ని ఢిల్లీలోని కృషి భవన్ లో కలిసి వివరించిన తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం దళారీలను ప్రోత్సహించడం వలన వ్యవసాయ పంటలకు, వాణిజ్య పంటలకు, ధాన్యానికి, పసుపుకి, పత్తికి, మిర్చికి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందకుండా పోతోందని వాపోయారు ఫసల్ బీమా యోజన అమల్లో తీసుకువచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఖరీఫ్ రబీ సీజన్లలో ఎరువుల కృత్రిమ కొరతలు సృష్టించడానికి కొంతమంది వ్యాపారులు కల్తీ విత్తనాలు అమ్మకాల వల్ల రైతులకు నష్టం జరుగుతుందని వారికి వివరించారు వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో కూడుకున్న నోడల్ ఆఫీసర్ని ఒకరిని ఏర్పాటు చేయాలని సందర్భంగా వ్యవసాయ శాఖ కేంద్రమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహన్ని కోరారు వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న సబ్సిడీలను ఎత్తివేసారని %ూవీ ఖఖూఖవీ% పియం కుసుం పథకాన్ని అమలు జరపకుండా నీరుగారిస్తున్నారని వారికి తెలియజేశారు , రైతు రుణమాఫీ సరిగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల ఇంకా వేలాది రైతులు రుణగ్రస్తులుగానే మిగిలారని కొత్తగా పరపతి వ్యవసాయ రుణాలు ఇవ్వటానికి ఏ బ్యాంకులు కూడా ముందుకు రావటం లేదు అన్న విషయాన్ని తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చి గ్రామీణాభివృద్ధిపై, వ్యవసాయంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని కోరారు

## ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో..

న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) : గూఢచర్యంకేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్ తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి.మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారుల తో తనకు సంబంధాలున్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

మచిలీపట్టణం,మే21(ఆకాంక్ష): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 38వ వార్డులో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్రం భవనానికి మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేశారు. అలాగే ఇక్కడ జరిగిన మినీ మహానాడులో పాల్గొన్నారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కుంభకోణాలతో ఏపీ పరువును రోడ్డున పడేశారని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో జరిగిన కుంభకోణాలు బయటపడుతుంటే బుకాయింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తున్న అధికారులను భయపెట్టేలా జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అధికారులను భయపెట్టినా, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. వైసీపీ నేతలు చేసిన పాపాలే.. నేడు వారిపాలిట శాపంగా మారాయని విమర్శలు చేశారు. ఓబులాపురం గనుల కుంభకోణంలో గాలి జనార్ధనరెడ్డికి శిక్ష పడిందంటే అది టీడీపీ చేసిన పోరాట ఫలితమేనని మంత్రి కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రధానంగా ప్రజల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్న ప్రదేశం 500 గజాల ప్రభుత్వ స్థలమని, గతంలో అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి ఉన్నప్పుడు పెద్ద ఎత్తున అడ్డుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టామని, ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే ఇక్కడ పరిసర ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ముఖ్యంగా డయాలసిస్ రోగులకు చాలా ఉపయోగపడు తుందన్నారు. మచిలీపట్నంలోని వైద్య కళాశాల అనుసంధానంగా ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. వైద్య కళాశాలలో ఫిజికల్ ఫిట్నెస్ కేంద్రం ఏర్పాటుకు 12 కోట్ల రూపాయల వ్యయంతో టెండర్లు పిలిచామని త్వరలో పనులు మొదలవుతాయన్నారు. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉందని బందరు పట్టణం ప్రముఖ ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 3 కోట్ల రూపాయలను ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు అందజేశామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయ్యాక పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డిఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, మునిసిపల్ డి. ఈ. కుబియా నాయక్, ఏఈ రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, బుల్లయ్య , పీవీ గజేంద్రరావు, ఆనంద్ తదితర అధికారులు, అనధికారులు, వైద్య ఆరోగ్య మున్సిపల్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## అనాథ యువతికి కలెక్టర్ ఆధ్వర్యంలో వివాహం

పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) : రామగుండం ప్రాంతానికి చెందిన అనాథ యువతి మానస (22) వివాహం రాజేష్ (25) అనే వ్యక్తితో ఘనంగా జరిగింది. ఈ వివాహాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వయంగా పెళ్లి పెద్దగా నిర్వహించారు. వివాహం కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగింది. కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి పి. వెంకటేశ్వరరావు పేర్లతో వివాహ ఆహ్వాన పత్రికలు జారీ చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను చేకూర్చింది.

# మినీ మహానాడు లో టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి, బిజెపి నాయకులు

## పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**తిరువూరు, ఆకాంక్ష :** విసన్నపేట మండలం పుట్రెల పంచాయతీకి చెందిన వైసిపి, బిజెపి నాయకులు తిరువూరు లో మంగళవారం శ్రీరస్తు పంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు లో టిడిపి కండువా కప్పుకున్నారు. ఎ.ఎమ్.సి డైరెక్టర్ కొలికపోగు బాల, పుట్రెల టిడిపి సీనియర్ నాయకులు గాదె వెంకటేశ్వరరావు (జి.వి.ఆర్) ఆధ్వర్యంలో పుట్రెల పంచాయతీకి చెందిన బిజెపి నాయకులు చండీక వేణు బాబు, వైసిపి నాయకులు కొలికపోగు రవి అనుచరులు భారీ సంఖ్యలో టిడిపిలో చేరారు. వీరికి ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే టిడిపికి చెందిన దొడ్డ కవిత, దొడ్డ హర్షవర్ధన్ రెడ్డి ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలవగా ఆప్యాయంగా వారికి పార్టీ కండువాలు కప్పటం జరిగింది.


# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్



**విజయవాడ, ఆకాంక్ష:** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి బుధవారం ఉదయం Lucky shopping mall ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.


# విశ్వవిద్యాలయ ఆదేశాలు అమలు చేయాలి

## కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ



**మచిలీపట్నం, ఆకాంక్ష :** విశ్వవిద్యాలయం నుండి అనుబంధ కళాశాలలకు వచ్చే ఆదేశాలకు వెంటనే స్పందించాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. బుధవారం కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్ తో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంద్రా, యోగాంధ్రా కార్యక్రమాలను షెడ్యూల్ కు అనుగుణంగా క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, కృష్ణా విశ్వవిద్యాలయం రూపొందించిన అకడమిక్ క్యాలెండర్ ను ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్స్ లేవనెత్తిన పలు అంశాలపై స్పందించి నివృత్తి చేశారు. ఈ మీటింగ్ లో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు మట్టి ఖర్చులు అందజేత



**మచిలీపట్నం, ఆకాంక్ష:** మచిలీపట్నం నియోజకవర్గంలో అకాల మరణం చెందిన 53 మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు మట్టి ఖర్చుల నిమిత్తం కొల్లు ఫౌండేషన్ తరపున ఒకొక్క కుటుంబానికి రూ.5వేలు చొప్పున మంత్రి కొల్లు రవీంద్ర అందజేశారు. బుధవారం స్థానిక గోల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడులో మంత్రి రవీంద్ర చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 181 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.5వేలు చొప్పున రూ.9.05లక్షలు అందజేసినట్టు మంత్రి రవీంద్ర తెలిపారు.

# జూదరుల అరెస్ట్



**పులివెందుల మే 21 (ఆకాంక్ష):** వైయస్సార్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం అగ్రహారంలో జూదం ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ రవికుమార్ తన సిబ్బందితో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.5,190 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని, మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తమకు తెలపాలని ప్రజలను కోరారు.

# టిడిపిలో ఏ పదవి ఇచ్చినా ఆ పదవికే వన్నె తెచ్చే నాయకుడు నారా లోకేష్ : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

## టిడిపి జెండా ఆవిష్కరించిన నెట్టెం రఘురామ్, ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి, అబ్జర్వర్ సుఖవాసి శ్రీనివాస్

- తిరువూరులో నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు
- ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య
- తిరువూరులో లెదర్ ఓపరిశ్రమ తీసుకువచ్చేందుకు కృషి
- జాతీయ అధ్యక్షుడుగా ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు కొనసాగాలని తీర్మానం
- టిడిపి కార్యకర్తలకు నెట్టెం రఘురామ్, వర్ల రామయ్య క్రమశిక్షణ ఆదర్శం



**తిరువూరు, ఆకాంక్ష:** తెలుగుదేశం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి హెూదాలో వున్న విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కోటి మంది సభ్యత్వాలు పార్టీలో నమోదు కావటం జరిగింది. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీలో లేని విధంగా రికార్డ్ క్రియేట్ చేసిన యువ నాయకుడు లోకేష్ కి మహానాడు లో టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ పదవి ఇచ్చినా ఆ పదవికే వన్నె తీసుకువస్తాడని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. యువనాయకుడు నారా లోకేష్ కి ఉన్నత పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తిరూవూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో కలిసి లెదర్ పరిశ్రమకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. తిరువూరు నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం బుధవారం పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జిల్లా పార్టీ అధ్యక్షుడు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయటంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించారు. మిని మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి వున్న నాయకులు ఈ నియోజకవర్గంలో వున్నారు. 43 ఏళ్లుగా పార్టీకి సేవ చేయటమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. పదువులు వచ్చిన రాకపోయినా పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డారన్నారు. తిరుపూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పాత తరం కొత్త తరం కలయిక అన్నారు. ఇటువంటి నాయకులు, కార్యకర్తలు వున్న తిరువూరు నియోజకవర్గం అబివృద్ధి కోసం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో కలిసి తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందు నిలబెట్టడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి ఆవిర్భవించినప్పటి నుంచి దేశ రాజకీయల్లో కీలకపాత్ర పోషిస్తుం దన్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన ప్రాంతీయ పార్టీ ఏదైన వుందంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ఆనాడు 1989లో ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసిన విషయం గుర్తు చేశారు. నేడు ఎన్డీయే కూటమిలో బాగస్వాములుగా వున్నామన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఎన్నో రాష్ట్రాలు నేడు అమలు చేస్తున్నాయన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పనికి ఆహార పథకాన్ని ప్రస్తుతం దేశం మొత్తం ఆచరిస్తుందన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించటంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందు వుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల్లో ఎప్పుడు 20 ఏళ్ల ముందు వుంటారని కొనియాడారు. కంప్యూటర్ దేశ ఆర్థిక పరిస్థితిని మార్చే స్థితికి వచ్చిందంటే చంద్రబాబు నాయుడు కృషే కారణమన్నారు. ఎపిలో ఆర్టిషియల్ ఇంటెలెజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విద్యావేత్త, ఉన్నతమైన ఆలోచన భావాలు గల నాయకుడంటూ కొనియాడారు. ఎమ్మెల్యే కొలికపూడి తన ఆవేశం కొంచెం తగ్గించుకుంటే పరిణితి గల నాయకుడవుతాడని సూచించారు. నియోజవర్గంలో అందర్నీ కలుపుకుంటూ ముందుకువెళుతున్నారన్నారు. అలాగే తిరువూరు నియోజకవర్గం అభివృద్ధి కాంక్షిస్తూ టిడిపిలో చేరిన కౌన్సిలర్లను ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. పార్టీకి బలం బలగం కార్యకర్తలే అంటూ ఉత్సాహపర్చారు. పదవులు అందరి రాకపోవచ్చు...రాలేదని బాధపడకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. పదవులు రాని కార్యకర్తలు నాయకులు వర్ల రామయ్య, నెట్టెం రఘురామ్ లను ఆదర్శం తీసుకోవాలన్నారు. కొన్ని పరిస్థితుల కారణంగా తనకి పదవి ఆగిన కూడా క్రమశిక్షణ గల నాయకుడిగా వర్ల రామయ్య రోజు కష్టపడతున్నారని తెలిపారు. అలాగే మంత్రిగా చేసిన నెట్టెం రఘురామ్ కూడా పదవి ఆశించకుండా తనంతట తానుగా ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రతిపాదించాడు. వీరిద్దర్ని కార్యకర్తలు ఆదర్శం తీసుకోవాలన్నారు. తనకి ఎప్పుడు అండ దండగా వుంటూ సమయానికి తగిన సలహాలు ఇస్తూ నడిపిస్తున్న వర్ల రామయ్య, నెట్టెం రఘురామ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్ , తిరువూరు పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమా మహేష్ ,గంపలగూడెం మండల పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి, జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు మండలం పార్టీ అధ్యక్షుడు వెంకట నర్సిరెడ్డి, విసన్న పేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మట్టా వేణుగోపాల్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎ.ఎం.సి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ లో మెంబర్ , కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, సీనియర్ మహిళ నాయకులు రామకోటమ్మ, మసీద్ కమిటీ చైర్మన్ మొహిద్దీన్, ఎన్.టి.ఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరికృష్ణ (కిట్టు) లతోపాటు టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డు అందుకున్న డా. కొల్లూరి



**పెడన, ఆకాంక్ష:** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి హెూంశాఖ వైద్యశాఖ ఆర్థిక శాఖ జౌళి శాఖ విద్యుత్ శాఖ గృహ నిర్మాణ శాఖ తదితర మంత్రి పదవులను ఎంతో సమర్థవంతంగా పనిచేసిన రాజకీయ ఉద్దండుడు అపర చాణిక్యుడు మాన్యశ్రీ కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును డా. కొల్లూరి అందుకున్నారు. నటరత్న డా నందమూరి తారకరామారావు 102వ జయంతి, దర్శకరత్న దాసరి నారాయణరావు 78వ జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వారు విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా. కొల్లూరి నిస్వార్థ సేవలను గుర్తించిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపకులు సినీ దర్శకులు పి ఏ భాస్కర రావు ప్రతిభ సేవా సంస్థ వ్యవస్థాపకులు అడవి రాజు తదితరులు డా. కొల్లూరిని వస్త్ర కిరీటం దుశ్యాలువ తో ఘనంగా సత్కరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును సేవా రంగంలో డా. కొల్లూరికి అందజేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును సేవా రంగంలో అందుకున్న ప్రథమ వ్యక్తిని కావడం ఎంతో సంతోషంగా ఉందని నాకు ఈ వార్డును అందజేసిన నిర్వాహకులకు డా. కొల్లూరి కృతజ్ఞతలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ ప్రతినిధులు తో పాటు పట్టణ పుర ప్రముఖులతోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పలువురు డా. కొల్లూరికి అభినందనలు తెలియజేశారు.



# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణ

**మచిలీపట్నం, ఆకాంక్ష:** ఫతుల్లాబాదలో గల స్వయంభుగా ఉన్నటువంటి శ్రీ ప్రపత్తి ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వార్ల కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు రామసారథి సారథ్యంలో వేద పండితులు శాస్త్రోక్తంగా వేద మంత్రాల నడుమ పుణ్య దంపతుల చే పూజాదికాలు నిర్వహించి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి "కళ్యాణాన్ని" అంగరంగ వైభవముగా కన్నుల పండుగగా యావన్మంది భక్తుల నడుమ వేద పండితులు నిర్వహించారు. అనంతరం ఆగమ శాస్త్రం ప్రకారం "శాంతి హెూమాన్ని" పుణ్య దంపతులచే గావించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి కరుణాకటాక్షాలు కలగాలని ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగరఅధ్యక్షులు గడ్డం రాజు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండేలా శుభాలు కలగాలని భగవంతుని కోరినట్టు గడ్డం రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారపర్య ప్రధాన అర్చకులు రామసారధి మాట్లాడుతూ హనుమ జయంతిని పురస్కరించుకొని శ్రీ ప్రపత్తి ఆంజనేయస్వామి వారికి రేపు అత్యంత వైభవంగా జయంతి వేడుకలు నిర్వహిస్తామని భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.



# మన రాష్ట్రానికి అతి పెద్ద సంపద సముద్ర తీరము





## రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)చైర్మన్ రవి నాయుడు.

**మచిలీపట్నం, ఆకాంక్ష:** వచ్చే జూన్ నెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరగనున్న మసుల ఫెస్ట్ లో భాగంగా జల క్రీడలను, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను అధికారులతో సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహిస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు.బుధవారం మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్ ను శాప్ చైర్మన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వాగత తోరణం ఏర్పాట్లను రేఖా చిత్రపటం ద్వారా ఏ ఏ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్నారు తదితర వివరాలను శాప్ చైర్మన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సముద్రతీరం వెంబడి పర్యటించి జల క్రీడలు నిర్వహించే ప్రదేశం పరిశీలించి, క్రీడలు జరిగే సమయంలో దాదాపు 8,000 మంది దాకా ప్రజలు వీక్షించేందుకు వీలుగా తగిన గ్యాలరీలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ వలయాలు మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని చైర్మన్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో మచిలీపట్నం అన్నింటికి ప్రధాన కేంద్రంగా ఉంటూ దేదీప్యమానంగా వెలుగొందిందన్నారు. దురదృష్టవశాత్తు వెనుకబడుతూ వచ్చిందన్నారు. 2014-19 లో పూర్వవైభవాన్ని తీసుకొని రావడానికి అప్పటి రాష్ట్ర క్రీడలు యువజన శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు.మరలా నేడు మంత్రి గా బాధ్యతలు చేపట్టాక పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు.ఇందులో భాగంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను వచ్చే జూన్ నెల 5 వ తేదీన పెద్ద ఎత్తున ప్రారంభించేందుకు మంత్రి సన్నాహాలు చేస్తున్నారన్నారు. తద్వారా మచిలీపట్నంను మంచి పర్యాటక సాంస్కృతిక ఆధ్యాత్మిక క్రీడా పరంగా అన్ని విధాల అభివృద్ధి చేయాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా కెనోయింగ్, కయా కింగ్ వంటి జల క్రీడలు, బీచ్ కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించాలని మంత్రివర్యులు సూచించారన్నారు.వారి సూచన మేరకు బీచ్ ను సందర్శించామని, ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించామని దేశంలోనే ఉత్తమమైన బీచ్ ఉత్సవాలుగా నిర్వహించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.ఈ ఉత్సవాలకు మసుల ఫెస్ట్25 నామకరణం చేశారని త్వరలో డాల్ఫిన్ లోగోను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు గుర్తుగా ఈ చిహ్నాన్ని మలిచారన్నారు .అంతేకాకుండా అమరావతికి ముఖద్వారంగా నిర్మిస్తున్న శాశ్వత తోరణం ఆకృతి చాలా బాగుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా చారిత్రాత్మక తోరణం రూపుదిద్దుకోవడం సంతోష దాయకమన్నారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా సాంస్కృతిక, పర్యాటక రంగాలలో ఉన్న ప్రముఖులను ఈ ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. తద్వారా మచిలీపట్నం ప్రాముఖ్యత దేశవ్యాప్తంగా విస్తరించే పరిస్థితి ఉందన్నారు. మన రాష్ట్రానికి అతి పెద్ద సంపద సముద్ర తీరమని ఈ తీర ప్రాంతాన్ని ఎలా ఉపయోగించుకోవాలని, ఎలా ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని, పర్యాటక రంగాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఉత్తమ క్రీడలు ముఖ్యంగా బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కెనొయింగ్, కయాకింగ్ జల క్రీడలు పెడల్ బోట్, డ్రాగన్ బోట్ వంటి నీటి పోటీలు నిర్వహిస్తామన్నారు.అందరినీ సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ పర్యటనలో శాప్ చైర్మన్ వెంట మెప్మా పీడీ సాయిబాబు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, విజయవాడ క్రీడల అధికారి కోటేశ్వరరావు, తహసీల్దారు హరినాథ్, జల క్రీడల జిల్లా అధ్యక్షులు దావులూరి సురేంద్రబాబు, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది:మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, ఆకాంక్ష:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం ఉదయం నగరంలోని 38వ వార్డులో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్రం భవనానికి రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రధానంగా ప్రజల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్న ప్రదేశం 500 గజాల ప్రభుత్వ స్థలమని, గతంలో అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి ఉన్నప్పుడు పెద్ద ఎత్తున అడ్డుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టామని, ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే ఇక్కడ పరిసర ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ముఖ్యంగా డయాలసిస్ రోగులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. ఆర్ మచిలీపట్నంలోని వైద్య కళాశాల అనుసంధానంగా ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు.వైద్య కళాశాలలో ఫిజికల్ ఫిట్నెస్ కేంద్రం ఏర్పాటుకు 12 కోట్ల రూపాయల వ్యయంతో టెండర్లు పిలిచామని త్వరలో పనులు మొదలవుతాయన్నారు. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉందని బందరు పట్టణం ప్రముఖ ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి 3 కోట్ల రూపాయలను ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు అందజేశామన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయ్యాక పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించ ుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, డిఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, మునిసిపల్ డి. ఈ. కుబియా నాయక్, ఏఈ రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, బుల్లయ్య , పీవీ గజేంద్రరావు, ఆనంద్ తదితర అధికారులు, అనధికారులు, వైద్య ఆరోగ్య మున్సిపల్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో ఆరోగ్యం కోసం

# నిరంతరం యోగా సాధన చేయాలి

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ**



**మచిలీపట్నం, ఆకాంక్ష:** యోగా సాధనతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, యోగ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యులై ఆరోగ్యవంతులు కావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పిలుపునిచ్చారు. రానున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో బుధవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.తొలుత జాతీయ, అంతర్జాతీయ యోగా పోటీలలో బంగారు పతకం సాధించిన శిరీష ఆధ్వర్యంలో నిర్ణీత ప్రోటో కాల్ ప్రకారం వజ్రాసనం, తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, ఉష్ట్రాసనం, శశాంకాసనం, మకరాసనం, భుజం గాసనం, సేతుబందా సనం, ఉత్థాన పాదాసనం, పవనముక్తాసనం, అమృతాసనం వంటి ఆసనాలు, కపాల భాతి, నాడీ శోధన, శీతలి, భ్రామరి ప్రాణాయామాలు అందరిచేత చేయించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే జూన్ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు బుధవారం యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభించామని, జూన్ 21వ తేదీ వరకు నెలరోజులపాటు జిల్లాలో యోగా పోటీలు తదితర పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యోగా సాధన వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మనసుతో శరీరం అనుసంధానం కావడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ప్రశాంతమైన జీవనం సాగించవచ్చున్నారు.యోగ కార్యక్రమాలను ఆయుష్ శాఖ వివిధ యోగా సంఘాల సహకారంతో జిల్లా స్థాయిలోనే కాకుండా మండల, గ్రామస్థాయిలో కూడా నిర్వహిస్తామని, యోగ గురువులు వారి శిష్య బృందంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ యోగ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.వేసవి సెలవులు అయ్యాక కళాశాలలు, పాఠశాలల్లో కూడా ఈ యోగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే జూన్ 21వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని తలపెట్టిందన్నారు. జిల్లాలో ఆరోజున మంగినపూడి బీచ్ లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం యోగా కార్యక్రమాలు నెల రోజులు చేస్తున్నప్పటికీ అంతటితో ఆపకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగా సాధన చేయాలన్నారు. ఈ యోగ కార్యక్రమాల లో ప్రజలందరూ భాగస్వాములై. ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షణ తరగతులు నిర్వహించిన శిరీషను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమం లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డిఓ కే స్వాతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జిల్లా విద్యాధికారి రామారావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, డీఎస్పీ సిహెచ్ రాజా, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి జావేద్ ఖాన్, డాక్టర్ భాగ్యలక్ష్మి, యోగా గురువులు గురునాథ బాబు, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.



# భీమేశ్వరస్వామి ప్రతిష్ఠా మహోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ,ఆకాంక్ష :** మండలం గోవిందాపురంలో బుధవారం కన్నుల పండుగగా జరిగిన శ్రీ గంగా సమేత భీమేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ మంత్రివర్యులు శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి స్వామి వారిని దర్శించుకున్న ఆయన, ప్రతిష్ఠ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా స్వామివారి ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించడంపై సంతోషం వ్యక్తంచేసిన ప్రత్తిపాటి వారిని అభినందించారు. ప్రత్తిపాటి, ఎంపీ లావు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, షేక్ టీడీపీ కరిముల్లా, కామినేని సాయిబాబు, గుత్తా వెంకటేశ్వర్లు, కందుల రమణ, తుబాటి శ్రీహరి, తుపాకుల అప్పారావు, గోపి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు ఎంత ఓర్పుతో ఉంటే అంత ప్రతిఫలం పొందుతారు. మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ,ఆకాంక్ష :** సూపర్-6 పథకాలన్నీ ప్రభుత్వం కచ్చితంగా అమలుచేస్తుందని, పథకాల అమలుతో పాటు, ప్రభుత్వ పనితీరుపై వైసీపీ దుష్ప్రచారాన్ని కార్యకర్తలు ఎంతో ధీటుగా సమర్థవంతంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా నిమిషం సమయం వృథా చేయకుండా, రాష్ట్రం.. ప్రజలకోసం ఎంతో కష్టపడుతున్నారని, ఈ సందర్భంలో మూడుపార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అందరం కలిసి ఉంటేనే చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే నంబర్-1 గా నిలుస్తుందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తయితే వెనుకబాటు ప్రాంతమైన పల్నాడు రూపురేఖలే మారిపోతాయన్న ప్రత్తిపాటి, గతంలో కోడెల శివప్రసాదరావు స్పీకర్ గా ఉన్నప్పుడు గోదావరి, కృష్ణా-పెన్నా అనుసంధానంలో భాగంగా నకరికల్లులో రూ.6వేలకోట్ల పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఎంపీ కృష్ణదేవరాయలు పల్నాడు జిల్లాకు తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. నరసరావుపేటలో జరిగిన జిల్లా మహానాడులో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ జీ.వీ.ఆంజనేయులు, గురజాల, మాచర్ల, పెదకూరపాడు శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, భాష్యం ప్రవీణ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# "ఘనంగా ప్రజా ప్రెస్ క్లబ్ లో భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి.



**తనకల్లు, ఆకాంక్ష :** భారతరత్న మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ34 వ వర్ధంతిని తనకల్లు ప్రజా ప్రెస్ క్లబ్ లో మండలకన్వీనర్ తోపు పారేష్ అధర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీమండల కన్వీనర్ తోపు పారేష్, నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్ర పటానికి పూలమాలను వేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తోపు పారేష్ ప్రజా ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ భారత మాజీ ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ టెక్నాలజీకి ఆధ్యుడు అని తన హయంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో గొప్ప గొప్ప సంస్కరణలు చేపట్టి నవీన భారతదేశంలో కొత్త కొత్త టెక్నాలజీని పరిచయం చేస్తూ యువతకు గొప్ప మార్పు దిశగా దేశాన్ని నడిపించారని ఆయన తన చివరి ఊపిరి ఉన్నంతవరకు భారత దేశ ప్రజల సంక్షేమం కోసం దేశాన్ని ప్రగతి బాటలో నడిపించారని అన్నారు. ఆయన తన చిన్న వయసు 40 సంవత్సరములోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు, మనమందరం రాజీవ్ గాంధీ స్ఫూర్తిని పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమలో తనకల్లు మండల కన్వీన ర్ తోపు పారేస్, ఎస్సీ సెల్ మండల.కన్వీనర్ డి నరసింహులు, యూత్ కాంగ్రెస్ సురేష్, వేమ నారాయణ. నరసింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై కలెక్టర్ సూచనలు



**ఎద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్న నీటిపారుదల, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సారెస్పీ కాల్వల మరమ్మతు పనులను గుర్తించి, పనులు చేపట్టాలని సూచించారు.

# హనుమత్ జయంతి వేడుకలు ప్రారంభం.



**నాదెండ్ల , అమరావతి:** మండలంలోని గణపవరం కోదండ రామాలయం ఆంజనేయస్వామి దేవాలయం, సాతులూరు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో, చందవరం రాముల వారి గుడి నందు, మంగళవారం నుండి హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. గణపవరం కోదండ రామస్వామి దేవాలయంలో, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పంచామృత అభిషేకాలు, గోత్రనామ పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు దర్శి ఉమామహేశ్వర శర్మ, అనిల్ కుమార్ శర్మలు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సింధూర అర్చన చేశారు. హాజరైన భక్తులకు భారీగా తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. గురువారం ప్రత్యేక పూజ నిర్వహించి హాజరైన భక్తులకు పండ్లు ప్రసాదాలు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దేవాలయాలను రంగురంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు. మూడు రోజులు పాటు దేవాలయం వద్ద రాత్రిపూట వాళ్ళు భక్తిమంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పూజారులు తెలిపారు.

# డ్రైనేజి సమస్య లేకుండా పటిష్ట చర్యలు

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు: మే 21, అమరావతి:** గుంటూరు నగరంలోని 3 వంతెనల దగ్గర డ్రైనేజి సమస్య లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి 3 వంతెనల దగ్గర పర్యటించి వర్షపు నీరు నిలబడకుండా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, శంకర్ విలాస్ ఆర్.ఓ.బి తరువాత గుంటూరు పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాలకు అతి ముఖ్యమైన వారధిగా 3 వంతెనల మార్గం ఉందని, త్వరలో ఆర్.ఓ.బి పనులు ప్రారంభిస్తే ట్రాఫిక్ మళ్లింపుకు కూడా ఇదే మార్గం అవుతుందన్నారు. అటువంటి కీలకమైన ప్రాంతంలో రోడ్ల విస్తరణకు స్తల సేకరణ కూడా చేయడం జరిగిందన్నారు. కాని చిన్నపాటి వర్షానికి కూడా ఈ ప్రాంతం బురదతో మునుగుట వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణం మురుగు నిలవకుండా డ్రైన్ నిర్మాణం చేయాలని, స్తల సేకరణ జరిగిన ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. అవుట్ ఫాల్ డ్రైన్ వెంట్ కూడా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న డ్రైన్లు మరియు కల్వర్టుల వద్ద సిల్ట్ ను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో యస్.ఈ నాగమల్లేశ్వరరావు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఈ.ఈ సుందరరామిరెడ్డి, డి.ఈ.ఈ లు హనీఫ్, నాగభూషణం ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలి రావాలి:మార్కెట్ యార్డ్ చైర్మన్



**సంతమాగులూరు, అమరావతి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మ నిర్వహిస్తున్న మినీ మహానాడు కార్యక్రమం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో అద్దంకిలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కార్యకర్తలు, వివిధ హోదా ఉన్న నాయకులు గురువారం ఉదయం 10 గంటలకు అద్దంకిలో జరగబోయే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలి రావాలని టిడిపి బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి,సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ తెల్లప్రోలు రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని అద్దంకిలోని కామేపల్లి కళ్యాణమండపం సమీపంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంథనిలో ఘన నివాళులు



**మంథని (ఆకాంక్ష న్యూస్):** భారతదేశ ఆధునికతకు బీజం వేసిన దార్శనికుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ మాట్లాడుతూ, "రాజీవ్ గాంధీ దూరదృష్టితో దేశాన్ని సాంకేతికంగా ముందుకు నడిపించారు. ఆయన సారథ్యంలో దేశంలో టెలికాం విప్లవం, కంప్యూటరీకరణ ప్రారంభమయ్యాయి. గ్రామీణ విద్యాభివృద్ధికి నవోదయ విద్యాలయాలు, యువతకు ఓటుహక్కు వయస్సు తగ్గింపు వంటి సంస్కరణలు ఆయన దార్శనికతకు నిదర్శనం," అన్నారు. ఈ కార్యక్రమంలో వోద్నల శ్రీనివాస్, %ఊాజూ% చెర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు కుడుదుల వెంకన్న, ఉదరి శంకర్, పెరవేన లింగయ్య, రాం రాజశేఖర్, ఆకుల కిరణ్, కిషన్ జీ, %ూజ% సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మాజి సర్పంచ్‌లు ఐలి శ్రీనివాస్, ఎరుకల మధు, కర్ణ కృష్ణ, భీముని స్వామి, నాగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు రామస్వామి, అక్కపాక సది, గొల్లపల్లి శ్రీనివాస్, కాసిపేట బాపు, శ్రీపతి బాణయ్య, వికె. రవి, కుర్ర లింగయ్యలు రాజీవ్ గాంధీ పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు.

# ఘనంగా జరిగిన రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి




**చిలకలూరిపేట, అమరావతి:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపా ధి అవకాశాలు కల్పించి వారి జీవితా లలో శాశ్వత వెలుగులు నింపిన వ్య క్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శం కర శ్రీనివాసన్ అన్నారు. దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించడం కోసం కృషి చేసింది రాజీవ్ గాంధీ అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రధాన కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటే ష్ అధ్యక్షతన బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అద్దంకి అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి దేశ ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తే నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన కాలంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా యువత భవితను నిర్వీర్యం చేశారని విమర్శించారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పిన్న వయసులో ప్రధానమంత్రిగా ఎన్నికై మిన్నగా పరిపాలన సాగించిన పాలనా దక్షుడు రాజీవ్ గాంధీ అన్నారు. నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ బాపూజీ కలలుగన్న సంపూర్ణ గ్రామ స్వరాజ్య సాధన కోసం జవహర్ రోజ్గార్ యో జన పథకాన్ని ప్రవేశపెట్టి ఢిల్లీ నుంచి నేరుగా ప్రతి పల్లెకి నిధులు ఇచ్చి గ్రా మా భివృద్ధికి బాటలు వేసిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాగి మల్లికార్జునరావు, కాటూరి కోటేశ్వరరావు ఎప్పాల అంజిరెడ్డి తాళ్లూరి నాగేశ్వరరావు రెడ్డెం నర్సి రెడ్డి నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు కారు చోల స్వప్న కుమార్, షేక్ బా జీ,షేక్ మహమ్మద్ రఫీ, సుంకర హరిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి బి కదిరప్ప.....
- కరువు జిల్లా అయిన శ్రీ సత్య సాయి జిల్లాలో ఉపాధి దినాలు 200 చేయాలి.....
- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**తనకల్లు, అమరావతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా కరువు జిల్లా అయిన శ్రీ సత్య సాయి జిల్లాలో పనిచేస్తున్న కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని,వేతనదారులకు,కార్మికులకు పనికి సమాన వేతనం కల్పిస్తూ వారికి ఇన్సూరెన్స్,ఇతర అలవెన్సులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి బి కదిరప్ప డిమాండ్ చేశారు. మంగళవారం నంబులపూలకుంట మండలం ఎన్ రెడ్డివారిపల్లి గ్రామ సమీపంలోని కొట్టకుంటలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో ఆయన సమావేశమై కార్మిక చట్టాల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కార్యక్రమం చేపడుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించేదని,కానీ మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి నిధులు తగ్గిస్తూ ప్రస్తుతం 86 కోట్లకు తెచ్చిందని తెలిపారు. పని ప్రదేశాలలో కనీసం ప్రథమ చికిత్స కిట్లను కూడా పోవడం ఈ ప్రభుత్వం కూలీలు,కార్మికుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వేసవిలో నీడ,మంచినీరు,మజ్జిగను వేతనదారులకు ప్రభుత్వమే అందించాలన్నారు. పనిదినాలు 200 రోజులకు పెంచుతూ ,ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలి. ప్రతి వేతనదారునికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలి. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరగడంతో కూలీలు,కార్మికులు,రైతులు,సామాన్య ప్రజలకు భారం అవుతున్నదని,ఉపాధి హామీ పథకంలో వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇంటి పట్టాలు మంజూరుచేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి రమణ,సిపిఐ మండల కార్యదర్శి జి రమణ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య,మల్లిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,లాలూ సాబ్,రేణికేశ్వర్ రెడ్డి,అమ్మజాన్,గోవిందమ్మ,రమణమ్మ,ఫకీర్ బి,సరస్వతి,స్వాతి,లక్ష్మీదేవి,రామమోహన్ రెడ్డి,వెంకటయ్య,రమణ తదితర ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# బలగం సినిమా రిపీట్

- మానవత్వం మరోసారి విజయం సాధించింది...
- 60 ఏళ్ల వయసులో పంతాలు విడిచి అన్నదమ్ముళ్ల మళ్లీ కలయిక...

**రాజన్న సిరిసిల్ల జిల్లా (ఆకాంక్ష న్యూస్) :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో చోటు చేసుకున్న హృదయవిదారకమైన కానీ హృద్యమైన సంఘటన ప్రతి మనిషి గుండెను తడిపేసేలా ఉంది. మామిండ్ల నాగయ్య, మామిండ్ల రాములు అనే అన్నదమ్ముళ్లు చిన్న చిన్న విభేదాలతో పది సంవత్సరాల క్రితం విడిపోయారు. ఒకే గ్రామంలో నివసిస్తూ కూడా, వారిద్దరూ మాటలు మార్చుకోకుండానే దూరంగా జీవించారు. కాలం మారినా, మనసులు మారలేదు. అయితే వీరిలో మళ్లీ సాన్నిహిత్యాన్ని తీసుకురావాలనే తపనతో నాగయ్య కుమారుడు శ్రీనివాస్ అనేకసార్లు ప్రయత్నించాడు. కానీ అన్నదమ్ముళ్లలోని పాతగాయలు మరిచిపోలేకపోయాయి. నాలుగు రోజుల క్రితం వీరి మేనల్లుడు కూన తిరుపతి ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషాదకర సందర్భంలో జరిగే మూడు రోజుల కార్యానికి అన్నదమ్ముళ్లు ఇద్దరూ హాజరయ్యారు. అక్కడ, వారి మధ్య మౌనం ఉన్నా%శా% గుండెల్లో ఏదో తళతళలాడుతుండటాన్ని గుర్తించిన శ్రీనివాస్, పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ వారితో మాటలు చర్చించాడు. చిన్నప్పుడు కలిసికట్టుగా గడిపిన రోజులు%శా% కుటుంబ బంధాలు%శా% కలిసి పంచుకున్న నవ్వులు%శా% అన్నీ ఒక్కసారిగా వారి కన్నుల ముందే తిరగనేశాయి. గుండెల్లో పేరుకున్న గుసగుసలు కన్నీటిగా మారాయి. ఆరు పదుల వయసులో పంతాలు ఏమిటన్న భావనతో ఇద్దరూ కన్నీరు పెట్టుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. "ఇకనైనా కలిసి బ్రతుకుదాం" అంటూ పరస్పర యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన సమాజానికి ఒక గొప్ప సందేశం. మనసులు కలిస్తే ఎలాంటి దూరాలైనా తగ్గిపోతాయనేది మరోసారి రుజువైంది. అన్నదమ్ముళ్ల మధ్య ప్రేమ, మమకారం నేటికీ విలువైనదే అని చూపించిన ఈ సంఘటన, "బలగం" సినిమాలోని భావోద్వేగాన్ని సజీవంగా మళ్లీ గుర్తు చేసింది.



# జూన్ 1న మాచర్లలో "స్వరనీరాజనం" కార్యక్రమం.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ.

### ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.



**మాచర్ల, మే 21, అమరావతి:** మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో గాన గంధర్వుడు డాక్టర్ ఎస్.పి .బాలసుబ్రహ్మణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పప్రథంగా నిర్వహిస్తున్న తెలుగు సినిమా పాటల పోటీలు ది.01.06.2025. సాయంత్రం 7" గంటలకు, మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న, మానుకొండ కళ్యాణమండపంలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మరియు మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా తాసిల్దార్ బి.కిరణ్ కుమార్, కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, ఏలూరీ వెంకట రమణ బాబు, సి.ఐ ప్రభాకర్ రావు, కెసిపి జనరల్ మేనేజర్ వి. వెంకట రమణ, గుంటుపల్లి వెంకట గాంధీ, జున్న శ్రీనివాస రెడ్డి నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా విద్యాధరణి మురళీధరరాజు, సీనియర్ జర్నలిస్ట్, మరియు డి వి ఆర్ కే భువన్ సీనియర్ జర్నలిస్టు హాజరవుతారని తెలియజేశారు. ఈ పాటల పోటీలలో గెలుపొందిన వారికి, మొదటి బహుమతిగా 10000/- రెండవ బహుమతిగా 7000/- మూడవ బహుమతిగా 5000/- నాలుగవ బహుమతిగా 4000/- ఐదవ బహుమతిగా 3000/- రూపాయలు ప్రైజ్ మనీని కేటాయించబడినదని తెలిపారు. అలాగే ఈ పోటీలకు ఎంపికైన మరో 20 మందికి 1000/- రూపాయలు కన్సిలేషన్ బహుమతులుగా అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ముటుకుల కమలహాసన్ రావు, అధ్యక్షులుగా కొత్త మాసు శ్రీరామమూర్తి, బాహటం శేషగిరి రాజు, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, షేక్ చిన్న లాలు సాహెబ్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ కెపి చారి, పటాన్ నాగూరువల్లి పల్నాడు ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్, ఎనమదల వెంకటరామయ్య కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్, ఎం.బి.ఎస్. కోటేశ్వరరావు, చుండూరు వెంకటేశ్వర్లు, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ సలహాదారులుగా లయన్ కుర్రి సాయి మార్కొండరెడ్డి, గంగుల శ్రీనివాసరావు, పేరువాల అనిల్ కుమార్, పాల్గొంటారని తెలిపారు. అలాగే వ్యాఖ్యతలుగా పత్తి గొడుగు వెంకట నరసరాజు, సాయి మార్కొండ రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, కార్యక్రమాన్ని నిర్వహించేదరని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శిగా మాగులూరీ రాంబాబు, కోశాధికారిగా పటాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఆర్గనైజర్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యవర్గ సభ్యులుగా కాశీబోయిన శంకర్, గట్ల కోటిరెడ్డి, ఇల్లూరి పుల్లారెడ్డి, షేక్ జానీ (పల్నాడుటివి). ఈ కార్యక్రమాన్ని సహకరించేదరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 9505453457, 9573786029, 9866537346.